# ప్రభుత్వ విధానాలపై ఉద్యమించే సమయం వచ్చింది

స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చూపించాలి

సొంత వెబ్‌సైట్‌లోనే కాంగ్రెస్ పాలనపై 71 శాతం వ్యతిరేకత

మున్సిపల్ పాలకవర్గం అభినందన సభలో మాజీఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి మున్సిపల్ పాలకవర్గాన్ని సన్మానించిన దృశ్యం

సత్తుపల్లి టౌన్, జనవరి 31: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా చేసుకొని ప్రభుత్వ విధానాలను ఎండగట్టి ఉద్యమించే సమయం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఐదు సంవత్సరాల పాటు మున్సిపల్ పాలకవర్గం సమర్థవంతంగా నిర్వహించిన సందర్భంగా శుక్రవారం మాధురి ఫంక్షన్‌హాల్‌లో సన్మాన అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సండ్ర వెంకటవీరయ్య పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో ఇప్పటి వరకు ప్రభుత్వ పరమైన ట్యాక్స్‌లు చూశాం కానీ, డీ-ట్యాక్స్ మొదలైందని అన్నారు. ఈ ట్యాక్స్ వల్ల వ్యాపారులు, ఉద్యోగ సంఘాలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. మరోపక్క కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారేంటీలు అంటూ ప్రవేశపెట్టిన ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరించడమే కానీ ఆ దరఖాస్తులు పరిష్కరించిన పరిస్థితి కనిపించడం లేదని ఎద్దేవ చేశారు. సత్తుపల్లిని జిల్లా చేస్తామని ఎన్నికల హామీలో ఇచ్చిన వారు హామీను ఏం చేశారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో 5 మండలాల్లో 5 చిన్న గ్రామాలను చూసుకొని ఆ గ్రామాలకు మాత్రమే రైతు భరోసా అందించారని, మళ్లీ మార్చిలో రైతు భరోసా ఇస్తామని రైతులను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. మరోపక్క ధాన్యానికి సబ్సీడీ ఇస్తామని అనేక మంది రైతులకు సబ్సీడీ అందించలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఖమ్మం జిల్లాకు 300 కోట్ల రూపాయలు సింగరేణి నుంచి డీఎంఎఫ్‌టీ నిధులు వచ్చాయని, వాటిని రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలోకి మార్చుకున్నారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ ఉన్నా బదిలీలు కొనసాగిస్తున్నారని, మున్సిపల్ పాలకవర్గం పూర్తయిన రోజే కాంట్రాక్ట్ సిబ్బందిని తొలగించడం దారుణమైన విషయమన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం ఓ సాంప్రదాయ నియోజకవర్గమని, ముఖ్యమంత్రిగా పనిచేసిన జలగం వెంగళరావు, మంత్రిగా పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి అభివృద్ధిలో చరిత్ర సృష్టించారని, వారి బాటలోనే తాను కూడా అప్పటి సీఎం కేసీఆర్, హరీశ్‌రావుల సహకారంతో నియోజకవర్గానికి కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చామన్నారు. సత్తుపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన మున్సిపల్ పాలకవర్గానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేశ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ ఎంపీపీ దొడ్డా హైమావతి, మాజీ జడ్పీటీసీ కూసంపూడి రామారావు, కోటగిరి సుధాకర్‌బాబు, ఆత్మ మాజీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, కౌన్సిలర్లు మల్లూరు అంకంరాజు, అద్దంకి అనిల్, వీరపునేని రాధిక, బాబి, చాంద్‌పాషా, మారుతి సూరిబాబు పాల్గొన్నారు.

## ఘనంగా మాంట్‌ఫోర్ట్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు



డీఈవోకి జ్ఞాపికను అందజేస్తున్న ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం అర్బన్, జనవరి 31 : ఖమ్మం నగరంలోని మాంట్‌ఫోర్ట్ హైస్కూల్‌లో శుక్రవారం డైమండ్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొలుత మాంట్‌ఫోర్ట్ విగ్రహానికి పూలమాల వేసి, పూర్వ విద్యార్థుల సంఘం ఆఫీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో సోమశేఖరశర్మ, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఆర్జేసీ కృష్ణ మాట్లాడుతూ వందల మంది పూర్వ విద్యార్థులు ఇక్కడికి రావడం, స్కూల్ అభివృద్ధికి పాటుపడటం గొప్ప విషయమని కొనియాడారు. పూర్వ విద్యార్థి జబర్దస్త్ ఫేమ్ కర్తనందం అలరించారు. రిటైర్డ్, బదిలీపై వెళ్లిన, చనిపోయిన గురువుల కుటుంబ సభ్యులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాన్‌పాల్ అలెగ్జాండర్, వంజాకు లక్ష్మీనారాయణ, రమేష్‌బాబు, డాక్టర్స్ శ్యాంసుందర్, అజయ్‌కుమార్, హనుమాన్, వాసుదేవ్, సత్యనారాయణ, ఆర్లప్ప, మాధవ్, శివకుమార్ పాల్గొన్నారు.

## సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా నరసింహ

సత్తుపల్లిటౌన్, జనవరి 31: సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా వెయిటింగ్ లిస్టులో ఉన్న నరసింహ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ మందా రవిబాబు బదిలీ కాగా ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఆయన పని చేసిన కాలంలో బీఆర్ఎస్ పాలకవర్గానికి అనుకూలంగా ఉన్నారనే ఆరోపణలున్నాయి. దీంతో ప్రస్తుత ఎమ్మెల్యే పాలకవర్గం ముగిసిన వెంటనే రవిబాబును బదిలీ చేయించారని పలువురు పేర్కొంటున్నారు.



సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నరసింహ

## పాండురంగాపురంలో మెగా రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్లు

రఘునాథపాలెం, జనవరి 31 : ఖమ్మం నగరం 2వ డివిజన్ పరిధి పాండురంగాపురం రామాలయం ప్రాంగణంలో ఆశ్రయ సొసైటీ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులు శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. రక్తదానం ఎంతో గొప్పదని, ప్రాణాపాయస్థితిలో ఉన్నవారిని రక్షిస్తుందన్నారు. ప్రతి ఆర్నెళ్లకు ఓ సారి ప్రతిఒక్కరూ తమ రక్తాన్ని దానం చేయవచ్చునన్నారు. ప్రభుత్వ వైద్యులు ఎల్.సందీప్‌కుమార్, స్వరూప, వీరబాబు, దినేశ్, నిర్వాహకులు ఇరుగు నవీన్, హెచ్ వినయ్‌కుమార్, శీలం శ్రీనివాసరావు, చల్లా రాంబాబు, చిన్న మల్లేశం, జీ గోపి, కట్టా వెంకటేశ్, నున్నా పుల్లారావు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సండ్రకు తప్పిన ప్రమాదం



దెబ్బతిన్న సండ్ర వెంకటవీరయ్య కారు

వైరాటౌన్, జనవరి 31: వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ వద్ద మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పెనుప్రమాదం తప్పింది. ఖమ్మం నుంచి సత్తుపల్లి వెళ్తున్న సండ్ర వెంకట వీరయ్య కారును వెనుక నుంచి వస్తున్న మరో కారు ఢీకొట్టింది. దీంతో కారు డ్రైవర్ ఒక్కసారిగా కారు పక్కకు తప్పించడంతో ప్రమాదం తప్పింది. ఎవరికి ఎలాంటి హాని జరుగలేదు.

## ప్రమాదబీమా చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లిటౌన్, జనవరి 31: కిష్టారం గ్రామానికి చెందిన పిల్లి వీరయ్య మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మృతుడు బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకుని ఉండడంతో ఆయనకు పార్టీ తరపున ప్రమాదబీమా రూ.2లక్షలు మంజూరైంది. శుక్రవారం పట్టణంలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మృతుడి కుమారుడు లక్ష్మయ్యకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం లేకపోయినా కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ దొడ్డా హైమావతి, దొడ్డ శంకర్‌రావు, నాయకులు పాలకుర్తి రాజు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

# మిర్చి రైతులను ఆదుకోవాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాష్ట్ర రైతుసంఘం నాయకులు



మాట్లాడుతున్న రాష్ట్ర రైతుసంఘం నాయకులు

కొణిజర్ల, జనవరి 31: మిర్చి ధర తగ్గడంతో మిర్చి రైతులు నష్టపోకుండా ఆదుకోవాలని రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేశ్, ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కొణిజర్లలో తండు సోమయ్య అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. అప్పులు తెచ్చి మిర్చి పండించి చేతి కొచ్చే ముందు ఒకేసారి మిర్చి ధర పడిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. మిర్చి క్వింటాకు రూ.22వేలకు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, స్వర్ణ రమేశ్, వెంపటి పరశురాములు, మాచర్ల నాగభూషణం, తోటపల్లి సీతారాములు, యాస వెంకటేశ్వర్లు, దడిపినేని వెంకటేశ్వర్లు, పాపగంటి సుదర్శన్, బండారు వెంకన్న, చింతల ఆదిరెడ్డి, డేరంగుల లక్ష్మయ్య, కొమ్మినేని నర్సింహారావు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు కోసం కృషిచేస్తా..

ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్

ఖమ్మం అర్బన్, జనవరి 31 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు సీపీఎస్ రద్దు కోసం కృషి చేస్తానని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని డైట్ కళాశాలలో టీచర్స్‌ని ఓటు వేయాలని అభ్యర్థించారు. పలు సంఘాల నాయకులు, ప్రైవేట్ విద్యాసంస్థలను కలిసి తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పూల రవీందర్ వెంట శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనానికి శంకుస్థాపన



భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరాటౌన్, జనవరి 31: రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనం నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కల్యాణం కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్‌బాబు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఆర్‌లు, పీఆర్‌సీ లాంటి దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ పనులకు పీ.సత్యనారాయణ రూ.లక్ష, కొల్లి దుర్గ రూ.లక్ష, అబ్బూరి రమణ రూ.50వేలు, వీసీ.సత్యనారాయణ రూ.40వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య, మండల అధ్యక్షుడు పీ.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి టీవీ.కృష్ణయ్యసూరి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అర్బన్‌పార్క్‌లో దుప్పిపిల్ల కళేబరం లభ్యం

సత్తుపల్లిటౌన్, జనవరి 31: సత్తుపల్లి పట్టణ శివారు అర్బన్ పార్క్ సమీపంలోని మామిడితోటలో శుక్రవారం దుప్పి తల్లి, పిల్ల కళేబరం లభ్యమైంది. తోట యజమాని కళేబరాన్ని గుర్తించి సమాచారం అందించారు. అర్బన్‌పార్క్ నుంచి జంతువులు బయటకు వచ్చి కుక్కల దాడిలో మృతిచెంది ఉంటాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్టు అధికారుల నిర్లక్ష్యంతోనే అడవి జంతువులు అర్బన్ పార్క్ నుంచి బయటకు వచ్చి కుక్కల బారీన పడి మృతి చెందుతాయని స్థానికులు ఫారెస్టు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వరిపంట పరిశీలన

కొణిజర్ల, జనవరి 31: కొణిజర్ల గ్రామంలోని వరి పంటను కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే.రవికుమార్, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ వీ.చైతన్య, విస్తరణ శాస్త్రవేత్త పీఎస్ఎం.ఫణి, మండల వ్యవసాయ అధికారి బాలాజీ శుక్రవారం సందర్శించి రైతులకు యాజమాన్య పద్ధతులపై సూచనలు చేశారు. వరి ప్రస్తుతం పిలక వేసే దశలో ఉందని, ఈ దశలో ఉన్న వరికి ఆకుముడత వచ్చే అవకాశం ఉందన్నారు. ఆకుముడతలను విడదీస్తే లేత పసుపు లేదా ఆకు మచ్చ లార్వాలను గమనించవచ్చన్నారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలి

కారేపల్లి, జనవరి 31: అంగన్‌వాడీ కేంద్రాలపై సూపర్‌వైజర్లు నిరంతర పర్యవేక్షణ ఉండాలని కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయామణి అన్నారు. శుక్రవారం ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీడీపీవో మాట్లాడారు. ఐసీడీఎస్‌పై అదనపు కలెక్టర్ సమీక్ష చేసి సూచనలు చేసిందని, వాటిని క్షేత్రస్థాయి అమలు చేయాల్సిన బాధ్యత సూపర్‌వైజర్లదన్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగుల పెన్‌డౌన్

కారేపల్లి, జనవరి 31: ఉపాధిహామీ ఉద్యోగులు, సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించనందుకు నిరసిస్తూ శుక్రవారం కారేపల్లిలో పెన్‌డౌన్ నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం ఎంపీడీవో సురేందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఈసీ సుధీర్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బీఎఫ్‌టీలు పార్వతి, వసంత్, నాగేంద్రబాబు, కంప్యూటర్ ఆపరేటర్లు ఖలీల్, అరుణ, లక్ష్మణ్, పాల్గొన్నారు.

## శాఖాహారంపై అవగాహన

కారేపల్లి, జనవరి 31: శాఖాహారంతోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమని పిరమిడ్ సంస్థ ప్రతినిధులు కే.రమేశ్ అన్నారు. పిరమిడ్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లిలో ప్రధాన వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రకృతి, పిరమిడ్‌లో ధ్యాన సాధన చేయడం ద్వారా అధికశక్తి పొందవచ్చని నిరూపణ అయిందన్నారు.

## రేపు సాయిస్ఫూర్తి కళాశాలలో 'మాక్ ఎంసెట్-2025'

సత్తుపల్లిటౌన్, జనవరి 31: మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవరాల్లోని మండలాల్లోగల ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇంగ్లిష్, తెలుగు మీడియం విద్యార్థులకు సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ క్యాంపస్‌లో ఆదివారం మాక్ ఎంసెట్-2025 ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణితంలో 80మార్కులు, రసాయనశాస్త్రంలో 40, భౌతికశాస్త్రంలో 40 మొత్తం 160 మార్కులకు పరీక్ష నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9963084558, 9642621363 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## పాఠశాలకు ఫర్నీచర్ వితరణ

సత్తుపల్లిటౌన్, జనవరి 31: సత్తుపల్లి బాలికోన్నత పాఠశాలకు 'నోబ్ ల్యాబ్స్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్' అధినేతలు శుక్రవారం రూ.7 లక్షలు విలువ ఫర్నిచర్‌ను అందజేశారు. నోబ్‌ట్యాబ్ అధినేతలకు, ఫర్నీచర్ కోసం కృషి చేసిన చిట్టికుమార్‌కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## మదర్‌థెరిస్సా ఫార్మసీ కళాశాలకు బీ గ్రేడ్ గుర్తింపు

సత్తుపల్లిటౌన్, జనవరి 31: మండలంలోని కొత్తూరు గ్రామంలోగల మదర్‌థెరిస్సా ఫార్మసీ కళాశాలకు న్యాక్ (నేషనల్ అసైన్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్) వారిచే (సీజీపీఏ 2.45) బీ గ్రేడ్‌తో 5 సంవత్సరాల వరకు గుర్తింపు పొందింది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఫార్మసీ కళాశాలలో న్యాక్ అక్రిడిటేషన్ పొందిన ఏకైక ఫార్మసీ కళాశాలగా గుర్తింపు పొందిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయవరకు కుమార్‌రాజా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాల న్యాక్ బీ గ్రేడ్ గుర్తింపు పొందడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ కందిమళ్ల కృష్ణారావు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ దాసరి ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మండల స్థాయి టాలెంట్ టెస్టు

వేంసూరు, జనవరి 31: తెలంగాణ ఫిజికల్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్టును శుక్రవారం మండలంలోని మర్లపాడు హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించారు. టాలెంట్‌టెస్టులో వేంసూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని సీహెచ్.భాష్య ప్రథమస్థానం, అడసర్లపాడు జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని జీ.లక్ష్మీప్రశాంతి ద్వితీయ, మర్లపాడు జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని బీ.సహస్ర తృతీయ స్థానం సాధించింది. విజేతలకు మర్లపాడుకు చెందిన నడిపల్లి వాసుదేవరాజు నగదు బహుమతులు అందజేశారు. మర్లపాడు హెచ్ఎం సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎం.రవిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ వైభవం కమిటీ ఎన్నిక

వైరాటౌన్, జనవరి 31: వాసవీ క్లబ్ వైభవం వైరా నూతన కమిటీని శుక్రవారం వైరాలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాయల నాగేశ్వరరావు, కార్యదర్శిగా గొండెల రవి, కోశాధికారిగా మైలవరపు శ్రీను, జిల్లా ఆఫీసర్లుగా గ్రంధి ప్రవీణ్, జిల్లా జాయింట్ కార్యదర్శిగా పెనుగొండ ఉపేంద్రరావును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు, వాసవీ క్లబ్ మాజీ గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు, నాయకులు మాడిశెట్టి వరప్రసాద్, బచ్చు మురళి తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యాన్ని పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్

వైరాటౌన్, జనవరి 31: వైరాలోని గిడ్డంగుల సంస్థ గోదాములను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. గోదాములో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించారు. త్వరలోనే రేషన్‌షాపుల ద్వారా కార్డుదారులకు సన్నబియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేయనుందని పేర్కొన్నారు.

## మిర్చి తోట ధ్వంసం



ధ్వంసమైన మిర్చిపంటను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

బోనకల్లు, జనవరి 31: మండలంలోని మోటమర్రికి చెందిన గుడిద వీరభద్రం అనే కౌలు రైతు సాగు చేస్తున్న ఎకరం మిర్చి పంటను గుర్తుతెలియని దుండుగులు గురువారం రాత్రి ధ్వంసం చేశారు. గుర్తుతెలియని దుండగులు కొడవళ్లతో వచ్చి ఎకరం మిర్చి పంటను పూర్తి కోసివేశారు. సుమారు రూ.3 లక్షల నష్టం వాటిల్లిందంటూ బాధిత రైతు కన్నీరుమున్నీరుగా విలపించారు. ధ్వంసమైన మిర్చి పంటను సీపీఐ నాయకులు పరిశీలించారు.

## ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు

బోనకల్లు, జనవరి 31: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. టాలెంట్ టెస్టుకు వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ టాలెంట్ టెస్టులో ఆంగ్ల, తెలుగు మాధ్యమాలకు చెందిన పలువురు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు.

## వరి గడ్డివాము దగ్ధం

బోనకల్లు, జనవరి 31: మండలంలోని చిరునోముల గ్రామంలో ఏడు ఎకరాల వరిగడ్డి వాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన చాపలమడుగు శ్రీనివాసరావు, రమేశ్‌బాబులకు చెందిన వరిగడ్డివాముకు శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు నిప్పంటించారు. దీంతో గడ్డివాము కాలి బూడిదైంది. రూ.లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. వీరికి చెందిన గడ్డి వాముకే గత ఏడాది ఫిబ్రవరిలో కూడా గుర్తుతెలియని దండగులు నిప్పంటించారు. కక్ష సాధింపు చర్యలో భాగంగానే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని బాధితులు వాపోతున్నారు. బోనకల్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## 'విద్యార్థులకు తోడుగా ఉంటాం'

కూసుమంచి, జనవరి 31: మండలంలో కొత్తగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు 'రైతు నేస్తం' వెల్ఫేర్ సొసైటీ అండగా ఉంటుందని సొసైటీ అధ్యక్షుడు చిలుకల నాగార్జున భరోసా ఇచ్చారు. కళాశాల విద్యార్థులకు సుమారు రూ.25 వేల విలువైన క్రీడాసామగ్రితోపాటు వివిధ రకాల వస్తువులను శుక్రవారం వితరణ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగార్జున మాట్లాడారు.

## రూ.2 లక్షల చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఖమ్మం డీఎస్పీ వీరభద్రస్వామి

కొణిజర్ల, జనవరి 31: మండలంలోని సింగరాయపాలెం గ్రామానికి చెందిన షేక్ చాంద్‌మియా అనారోగ్యంతో మృతిచెందారు. చాంద్‌మియా పోస్టాఫీసులో పీఎంజేజేబీవై పాలసీ కలిగి ఉండడంతో ఇన్సూరెన్స్ కింద రూ.2 లక్షలు మంజూరు అయ్యాయి. ఆ చెక్కును అతనికి నామినిగా ఉన్న మృతుడి భార్య షేక్ రజియాబేగంకు ఖమ్మం డీఎస్పీ వీరభద్రస్వామి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఐపీఓ కోటేశ్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


## కులాంతర వివాహాలకు ప్రత్యేక చట్టం తేవాలి



మాట్లాడుతున్న చింతల రమేశ్

రఘునాథపాలెం, జనవరి 31 : కులాంతర వివాహాలకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధి చిమ్మపూడిలో జరిగిన డీవైఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. కులాంతర వివాహం చేసుకున్నాడని సూర్యాపేటలో కృష్ణ అనే యువకుడిని హత్య చేసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలన్నారు. రోజురోజుకి రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు పెరిగిపోతున్నాయన్నారు. డీవైఎఫ్ఐ నాయకులు వీరబాబు, దొంతు గణేశ్, సోను, నఫీర్, లక్షిహిత్‌రెడ్డి, అజయ్, శ్రీరామ్ పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరికి అభిషేకం



అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తున్న కార్పొరేటర్ రాంమ్మోహన్‌రావు

ఖమ్మం, జనవరి 31 : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవి అమ్మవారికి అభిషేకం, పూజలు నిర్వహించారు. ఖమ్మం వాసవి క్లబ్ అధ్యక్షుడు, 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమ్మోహన్‌రావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. డిస్టిక్ వి 106ఏ గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు, జిల్లా వాసవి క్లబ్ బాధ్యులు గుమ్మడవెల్లి శ్రీనివాస్, మాశెట్టి వర ప్రసాద్, కొదుమూరి జగన్నాథం, గుంటుపల్లి దివాకర్‌గుప్తా, కొత్తూరు రమేష్, మురళీకృష్ణ, బచ్చు ప్రసాద్, వాసవి క్లబ్ సెక్రటరీ వెచ్చ కృష్ణ మోహన్, ట్రెజరర్ పసుమర్తి శ్రీనివాస్ పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వజ్ఞ విద్యార్థినికి 'నాట్య శిరోమణి'

ఖమ్మం అర్బన్, జనవరి 31 : ఖమ్మం నగరంలోని సర్వజ్ఞ పాఠశాలకు చెందిన విద్యార్థిని యోగ్నశ్రీ నాట్య శిరోమణి అవార్డును గెలుచుకున్నదని పాఠశాల డైరెక్టర్ నీలమ తెలిపారు. హైదరాబాద్‌లో సాంస్కృతిక లలిత కళల సమాఖ్య నిర్వహించిన 7వ జాతీయ నృత్య సంగీత చాంపియన్‌షిప్‌లో పోటీల్లో ప్రతిభ కనబర్చి అవార్డు సాధించిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.




విద్యార్థినిని అభినందిస్తున్న డైరెక్టర్ నాగేంద్రకుమార్

## ముదిగొండ డీటీగా ఉపేందర్

ముదిగొండ, జనవరి 31: ముదిగొండ డిప్యూటీ తహసీల్దార్ (డీటీ)గా ఉసికల ఉపేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన ఉపేందర్.. బదిలీపై డీటీగా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సునీతా ఎలిజిబెత్‌కు రిపోర్ట్ చేసి చార్జ్ తీసుకున్నారు.



ఉసికల ఉపేందర్